# అంగన్‌వాడి కేంద్రంలో అందచేసే సేవలు











### సేవ 1: ముందస్తు బాల్య సంరక్షణ మరియు విద్య (ఈ.సి.సి.ఈ.)/ప్రిస్కూల్ నాన్‌ఫార్మల్ విద్య

- తల్లితండ్రులకు 0-3 సంవత్సరాల వరకు ఇంటి ఆధారిత మార్గదర్శకత్వం ఇవ్వాలి.
- 0-3 సంవత్సరాల వరకు ముందస్తు ప్రేరేపణ.
- ముందస్తు పరీక్ష మరియు సూచన చేయటం.
- 0-3 సంవత్సరాల వరకు అత్యంత ఉత్తమమైన ఐ.వై.సి.ఎఫ్. పద్ధతులు.
- 0-3 సంవత్సరాల వరకు పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధి మైలురాళ్ల నెలవారి పర్యవేక్షణ మరియు ప్రోత్సాహం.
- నాన్ ఫార్మల్ ప్రిస్కూల్ విద్య.
- నెలవారీ పర్యవేక్షణ మరియు 3-6 సంవత్సరాల వరకు పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధి మైలురాళ్లు.
- నిర్ణీత గ్రామం ఈ.సి.సి.ఈ. రోజులు.

### సేవ 2: శిశువులు మరియు చిన్న పిల్లల్లో సంరక్షణ మరియు పౌష్టికాహార కౌన్సిలింగ్ ఆహారం అందించటం మరియు మాతృ సంరక్షణ

- ఉత్తమమైన తల్లిపాలు పద్ధతులు, అనుబంధ ఆహారం, ఆహారం తీసుకునేలా హామీవహించటానికి ఒక్కొక్కరికి కౌన్సిలింగ్ చేయటం.
- గృహ సందర్శన మరియు తదుపరి సందర్శనలు.
- గర్భిణీ స్త్రీలని ముందుగా రిజిస్టర్ చేసుకోవటం, 3 లేదా అంతకంటే ఎక్కువగా ప్రసూతి పూర్వం పరీక్షలు, ఆసుపత్రిలో ప్రసవం మరియు ప్రసవం తర్వాత పరీక్షలు.
- గర్భిణీ స్త్రీలకి ఆహారం, విశ్రాంతి మరియు గృహ సందర్శనల సమయంలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ తీసుకొనుటకు కౌన్సిలింగ్.
- తల్లుల బరువు పెరగటంపై పర్యవేక్షణ.
- పాలోర్ మరియు నీరు పట్టటం మరియు ఏవైనా ఇతర ప్రమాదకర చిహ్నాల గురించి పరీక్షించటం
- కొత్తగా పుట్టిన శిశువుల సంరక్షణకు అవసరమైన హోమ్ బేసేడ్ కౌన్సిలింగ్ చేయటం.
- కౌన్సిలింగ్ మరియు పాలివ్వటంలో మద్దతు.
- బిడ్డకు బిడ్డకు మధ్య విరామంపై కౌన్సిలింగ్.

### సేవ 2-కొనసాగింది: సంరక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యం మరియు పరిశుభ్రతల అవగాహన

- నెలవారీ ఆరోగ్యం మరియు పౌష్టికాహార చైతన్య సమావేశాలు.
- మెరుగుపర్చబడిన సంరక్షణ పద్ధతులు -ఆహారం అందచేయటం, ఆరోగ్యం మరియు పరిశుభ్రత మరియు మనోసాంఘికంపై అవగాహన కలిగించటం.
- గర్భవతిగా ఉన్న సమయంలో, పాలిచ్చేటప్పుడు, యుక్తవయస్సు వచ్చిన తర్వాత పరిజ్ఞానం పంచుకోవటం.
- స్థానిక ఆహార పదార్థాలు మరియు కుటుంబ ఆహారాన్ని ప్రోత్సహించటం.
- సక్రమమైన ఆహార ప్రదర్శన.
- పౌష్టికాహార వారోత్సవం, తల్లిపాల వారోత్సవం, సమీకృత శిశు అభివృద్ధి సేవల దినం మొదలైన వాటి వేడుకలు.

### సేవ 2-కొనసాగింది: బరువు తక్కువ గల పిల్లల గురించి కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ

- అర్హులైన పిల్లలందరి బరువు 100 శాతం చూడటం మరియు బరువు తక్కువ గల పిల్లల్ని గుర్తించటం.
- వైద్య సహాయం అవసరమైన పిల్లల్ని ఎన్.ఆర్.సి.లకి రెఫర్ చేయడం.
- మధ్యస్థంగా మరియు అతి తక్కువ బరువు గల పిల్లల్ని 12 రోజుల పోషకాహార కౌన్సిలింగ్ మరియు సంరక్షణ సమావేశాలకు సూచించటం (స్నేహ షివిర్స్)
- గృహ సందర్శనలో 18 రోజుల గృహ సంరక్షణ మరియు తదుపరి ఫాలోఅప్.
- 12 రోజులు మరియు 18 రోజుల తర్వాత బరువు పెరగటం గురించి పర్యవేక్షించటం.

### సేవ 3: ఆరోగ్య సేవలు

- క్రమబద్ధమైన, నిర్ణయించిన నెలవారీ గ్రామ ఆరోగ్య పోషణా దినోత్సవంలు.
- ప్రాథమిక టీకాలు.
- గర్భిణిలకు టెటనస్ టోక్సైడ్.
- సూక్ష్మ పోషకాల అనుబంధ ఆహారం-విటమిన్ ఏ, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ అందచేయటం.
- పిల్లలకు కడుపులో పురుగులు లేకుండా డీ వార్మింగ్ చేయటం.
- వైద్య సహాయాన్ని పొందవలసిన అతి తక్కువ బరువు గల పిల్లల్ని గుర్తించటం.
- బరువు తక్కువ గల పిల్లల యొక్క కమ్యూనిటి బేసేడ్ నిర్వహణకు మద్దతు.
- అతి తక్కువ బరువు గల పిల్లల్ని ఆసుపత్రులు/ ఎన్.ఆర్.సి.లకి రెఫర్ చేయడం.
- గర్భవతిగా ఉన్న సమయంలో వచ్చే సమస్యల గురించి సూచించటం.
- కొత్తగా పుట్టిన అనారోగ్య శిశువుల్ని రెఫర్ చేయుట.
- అనారోగ్య పిల్లల్ని రెఫర్ చేయుట.

### సేవ 4-కమ్యూనిటీ సమీకరణ, చైతన్యం, ప్రచారం మరియు ఐ.ఈ.సి.

